# 4th India – Philippines Joint Commission on Bilateral Cooperation

November 06, 2020

## ద్వైపాక్షికంపై భారత్ - ఫిలిప్పీన్స్ 4వ జాయింట్ కమిషన్

నవంబర్ 06, 2020

1. ద్వైపాక్షిక సహకారంపై భారత్-ఫిలిప్పీన్స్ జాయింట్ కమిషన్ 4వ సమావేశం 06 నవంబర్ 2020న వర్చువల్‌గా జరిగింది. దీనికి భారత్ విదేశీ వ్యవహారాల మంత్రి (ఈఏఎం) డా. ఎస్. జైశంకర్ మరియు ఫిలిప్పీన్స్ విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి శ్రీ టియోడోరో లోక్సిన్ జూనియర్ సహ-సారథ్యం వహించారు.

2. పరస్పర ప్రాధాన్యత గల విస్తృత స్థాయి అంశాలపై ఇరు పక్షాలు సమగ్రమైన చర్చలు జరిపాయి. భారత్-ఫిలిప్పీన్స్ ద్వైపాక్షిక సంబంధాలలో తాజాగా చోటుచేసుకున్న పరిణామాలను వారు సమీక్షించారు అలాగే భవిష్యత్తులో విస్తృత సంప్రదింపులకు సంబంధించి కార్యాచరణను చర్చించారు. ఇరు దేశాల్లో నెలకొన్న సవాళ్లు, మరీ ముఖ్యంగా కోవిడ్-19 మహమ్మారిని ఎదుర్కొనేందుకు ఆరోగ్య రంగంలో చేపట్టాల్సిన చర్యలకు సంబంధించి సహకారాన్ని బలోపేతం చేసుకోవడంలో తమ నిబద్ధతను సహ-సారథులు పునరుద్ఘాటించారు.

3. ఇరు దేశాల మధ్య రక్షణ ఒప్పందాలు మరియు మారిటైమ్ సహకారాన్ని, ముఖ్యంగా సైనిక శిక్షణ మరియు విద్య, సామర్థ్య నిర్మాణం, క్రమం తప్పకుండా సహకారాత్మక పర్యటనలు, అలాగే రక్షణ పరికరాల కొనుగోళ్ల విషయంలో బంధాన్ని మరింత పటిష్టం చేసుకోవడానికి సహ-సారథులు అంగీకరించారు. సంబంధిత ఏజెన్సీల మధ్య సమాచార మార్పిడి ద్వారా ఉగ్రవాదాన్ని అణిచివేసే చర్యల్లో సహకారాన్ని పెంపొందించుకోవడం అలాగే అవసరమైన ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలకు మద్దతును అందించుకోవడానికి వారు అంగీకారం తెలిపారు.

4. ఇరు దేశాల్లో ఉజ్వలమైన ఆర్థిక అవకాశాలు నెలకొన్న నేపథ్యంలో, వాణిజ్యం మరియు పెట్టుబడి సంబంధాలను విస్తరించుకోవడానికి సహ-సారథులు సమ్మతించారు. వ్యవసాయం, ఆరోగ్యం మరియు ఔషధాలు, పర్యాటకం, ఇంధనం, ఐసిటీ, మరియు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేసుకునే దిశగా పనిచేసేందుకు ఇరు పక్షాలు అంగీకరించాయి.

5. భారతీయ విద్యార్థులకు ఫిలిప్పీన్స్ అందిస్తున్న విద్యావకాశాలను ఈఏఎం కొనియాడారు. అదేవిధంగా ఫిలిప్పీన్స్‌కు భారత్ అందిస్తున్న అభివృద్ధి మరియు సామర్థ్య నిర్మాణ సహాయాన్ని కూడా ఆయన పునరుద్ఘాటించారు. ఐటీఈసీ మరియు ఇ-ఐటీఈసీ కార్యక్రమాలను వినియోగించుకోవాలని, అలాగే ఐఐటీలు ఆసియాన్ కూటమి దేశాలకు ఆఫర్ చేస్తున్న సమీకృత పీహెచ్‌డీ ఫెలోషిప్స్‌ను ఉపయోగించుకోవాల్సిందిగా ఫిలిప్పీన్స్ విద్యార్థులను ఈఏఎం ఆహ్వానించారు.

6. భారత్-ఫిలిప్పీన్స్ మధ్య పరస్పర ప్రయోజనకర సంబంధాన్ని మరింత విస్తరించుకోవాలన్న ఇరు దేశాల నేతల దృక్కోణానికి అనుగుణంగా, పునరుత్పాదక ఇంధనం, అంతరిక్షం, సైబర్ సెక్యూరిటీ మరియు సాంప్రదాయ ఔషధాల వంటి వర్ధమాన రంగాల్లో సన్నిహిత సహకారానికి అవకాశాలను అన్వేషించేందుకు సహ-సారథులు సమ్మతించారు.

7. వాణిజ్యం, పెట్టుబడులు, పర్యాటకం అలాగే ఇరు దేశాల మధ్య విద్యార్థులకు అవకాశాల మార్పిడిని విస్తరించడానికి వీలుగా, భారత్-ఫిలిప్పీన్స్ మధ్య సరళతరమైన వీసాల జారీ విధానాన్ని అమల్లోకి తెచ్చే దిశగా పనిచేసేందుకు ఇరు పక్షాలు అంగీకరించాయి.

8. ప్రాంతీయ మరియు అంతర్జాతీయ అంశాల విషయానికొస్తే, బహుళపక్ష వేదికల్లో సన్నిహిత సమన్వయానికి ఇరు పక్షాలు సమ్మతించాయి. భారత్ అనుసరిస్తున్న ఇండో-పసిఫిక్ ఓషన్స్ ఇనిషియేటివ్ (ఐపీఓపీ) మరియు ఈ ప్రాంతంలోని అన్ని దేశాల కోసం సహకారాత్మక భద్రత, సుసంపన్నత అలాగే వృద్ధిని సాధించడానికి ఇండో-పసిఫిక్‌పై ఆసియాన్ అంచనాలకు అనుగుణంగా బహుముఖ భాగస్వామ్యం విషయంలో వారి నిబద్ధతను ఈఏఎం మరియు కార్యదర్శి లోక్సిన్ పునరుద్ఘాటించారు.

**న్యూఢిల్లీ**
**నవంబర్ 06, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.